RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 సోమవారం 19 ఆగస్ట్ 2024

Digital Edition

## ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానగా ముఖ్యమైన అంశాలు విశ్లేషించుకున్నామని, పరకాలకు సంబంధించిన విషయంపై హైదరాబాదులో మాట్లాడనున్నామన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఉపయోగ పడుతుందని, టెక్స్ టైల్ పార్క్ విషయంలో గత ప్రభుత్వాలు మాటలకే పరిమితం చేసిందన్నారు మంత్రి పొంగులేటి. గతంలో వరంగల్ కు వచ్చిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ ను ఈ దేశం లో కాదు, ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేయాలని ఉందని, ముఖ్యమంత్రి కొరియా వెళ్లినపుడు టెక్స్ టైల్ పార్క్ గురించి అనేక విషయాలు మాట్లాడారన్నారు. రానున్న రోజుల్లో టెక్ టైల్ పార్క్ కి పెద్ద కంపెనీలు రావడానికి సుముఖం గా ఉన్నారని, ప్రజలు పక్షపతికి గా ఉండేది ఈ ప్రభుత్వమన్నారు మంత్రి పొంగులేటి. వైఎస్ జల యజ్ఞం లో భాగంగా, కొనేమాకుల రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఓపెన్ చేస్తాం, ఆ ప్రాంత ప్రజలు ఉపయోగ పడుతుందని, నెల రోజుల్లో లోప్ నూతన హాస్పిటల్ మొదటి ఫ్లోర్ ప్రారంభించి, పాత హాస్పిటల్ షిఫ్ట్ చేస్తామన్నారు.

## రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కి కేటీఆర్ లేఖ

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఆ లేఖలో పొందుపరిచారు.వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు.. కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని తన లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

## రీల్స్ చేస్తూ, ప్రభాస్ ప్రక్కన హీరోయిన్ గా ఛాన్స్.....

**మనసాక్షి గొంతుక డెస్క్**



ఇమాన్వీ.. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్న పేరు. అంతేకాదు.. ఈ అమ్మాడికి ఒక్కరోజులోనే లక్ష మందికి పైగా ఫాలోవర్స్ పెరిగారు. ప్రస్తుతం కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది ఇమాన్వీ. అవును.. ఇంతకీ ఎవరీ బ్యూటీ.. అనుకుంటున్నారా..? ఏకంగా ప్రభాస్ సరసన ఛాన్స్ కొట్టేసింది.ఇమాన్వీ.. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్న పేరు. అంతేకాదు.. ఈ అమ్మాడికి ఒక్కరోజులోనే లక్ష మందికి పైగా ఫాలోవర్స్ పెరిగారు. ప్రస్తుతం కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది ఇమాన్వీ. అవును.. ఇంతకీ ఎవరీ బ్యూటీ.. అనుకుంటున్నారా..? ఏకంగా ప్రభాస్ సరసన ఛాన్స్ కొట్టేసింది.ప్రభాస్ హీరోగా డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహించనున్న హిస్టారికల్ లవ్ స్టోరీ శనివారం అధికారికంగా పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయిన సంగతి తెలిసింది ఇందులో మృణాల్ ఠాకూర్, అలియా భట్ హీరోయిన్స్ అనుకున్నారు.. కానీ అనుహ్యంగా ఇమాన్వీ పేరు తెరపైకి వచ్చింది.కథానాయికగా తొలి సినిమాతో ప్రభాస్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది ఈ చిన్నది. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఇమాన్వీ అసలు పేరు ఇమాన్వీ ఇస్మాయిల్. కానీ ఇమాన్వీగానే అందరికీ తెలుసు. 1995లో ఢిల్లీలో పుట్టిన ఇమాన్వీ సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది.

## లేటరల్ ఎంట్రీ' పద్ధతి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో 'లేటరల్ ఎంట్రీ' పద్ధతిలో భర్తీలను కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ మార్గంలో నియామకాలు చేపడుతూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు/ డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానించిన వేళ రాహుల్ ఈమేరకు ట్వీట్ చేశారు."కేంద్ర శాఖల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా నియామకాలు చేపడుతూ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాల ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదు. దీన్ని మెరుగుపరిచే బదులు.. లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారు. యూపీఎస్సీకి సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువత హక్కులను కాజేస్తున్నారు. సామాజిక న్యాయాన్ని కాలరాస్తున్నారు. కీలకమైన ప్రభుత్వ పదవుల్లో చేరడం ద్వారా కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఏం చేస్తారనే దానికి ప్రధాన ఉదాహరణ 'సెబీ'నే. ఈ విధమైన భర్తీ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని రాహుల్ పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**మన సాక్షి గొంతుక డెస్క్**

హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. ఈ మేరకు అయన శనివారం రాత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్ కనెక్టివిటీ రూట్ మ్యాప్పై అధికారులు సీఎంకు వివరించారు. రూట్ మ్యాప్పై పలు సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. బుద్వేల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం కోరారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. బుద్వేల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం కోరారు.రోడ్, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పిన సీఎం రేవంత్ యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్ పార్టీకే ఉంది



**మన సాక్షి గొంతుక డెస్క్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్ పార్టీకే ఉంది. బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన కర్మ మాకు లేదు అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. విలీనం, పొత్తులు గంగలో కలవనీయండి. వాటితో ప్రజలకేం సంబంధం?. కేసీఆర్, కేటీఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉంది. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ. రుణమాఫీ కాక రైతులు కాంగ్రెస్ దిష్టిబొమ్మలు కాల్చేస్తున్నా పట్టించుకోరా? రుణమాఫీ సహా 6 గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకు విలీన డ్రామాలు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పింది. 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా? రైతులందరికీ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల్లో 40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు కేటాయించి.. చివరకు రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా?. కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్థమయ్యాయని తెలిసే విలీన డ్రామాలాడుతూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారు" అని మండిపడ్డారు.

## రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ విశాఖలో ఏర్పాటు

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ స్మార్ట్ మీటర్లను తొలుత ప్రభుత్వం కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాత గృహాలకు ఏర్పాటు చేస్తారుఈ మీటర్ కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి, అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ట్ మీటర్ నుండి కరెంట్ మన ఇంటికి వస్తుంది తరువాత కట్ అయిపోతుంది. (మొబైల్ రీచార్జ్ మరియు డిస్ టీవీ లాగా)విద్యుత్ ఎంత వినియోగించింది వీటి ద్వారా ఎప్పుడైనా తెలుసుకోవచ్చు ఆన్లైన్లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది..



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## 374 వ జయంతి ఉత్సవాలు

**మనసాక్షి గొంతుక /మొయినాబాద్ రూరల్**



మొయినాబాద్ మండలం లోని పలు గ్రామాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు

బహుజన చక్రవర్తి ఢిల్లీ పిఠాన్ని గడగడాలడించిన విప్లవ వీరుడు గోల్కొండ కోటను పరిపాలించిన రారాజు నావబుల గుండెల్లో కత్తి దుసిన సూరీడు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన గౌడుల ముద్దు బిడ్డ. నేడు 374 వ జయంతిని పురస్కరించుకొని హిమాయత్ నగర్ గ్రామం లో ఆయనకు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం మనమందరం పాటుపడాలని అయన వేసిన బాటలో మనమందరం నడవాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమం లో హిమాయత్ నగర్ గ్రామ గౌడ సోదరులు పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

## సుశ్రుత గ్రామీణ వైద్యులు

**ఆగస్టు18 మన సాక్షి గొంతుక**



ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలు డాక్టర్ మౌమిత పైన జరిగిన ఘటనకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున సంతాపం ప్రకటిస్తూ నిందితులు ఎంత మంది ఉన్న వారు ఏ స్థాయిలో ఉన్న ప్రభుత్వం మాత్రం విడిచిపెట్టొద్దు అని విజ్ఞప్తి చేశారు,కనిపించే దేవుళ్ళు డాక్టర్లు అంటారు కాని ఆ దేవుళ్లకే రక్షణ లేకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు,వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తీసుకొని రావాలని కోరారు,కొంచెం కూడా కనికరం మానవత్వం లేకుండా వారి పైశాచిక ఆనందం కోసం డాక్టర్ మౌమిత ని అత్యాచారం,హత్య చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు,చనిపోయిన జూనియర్ వైద్యురాలికి అండగా నిలిచిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుకి మా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు,కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జూనియర్ వైద్యురాలి ఘటనపై స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి"**
**షాద్ నగర్ లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో నివాళి**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



'ఈ యుద్ధాలు వద్దురా కొడుకా.. మనది గీత వృత్తి, అది చేసే బతకాలి' అని తల్లి అన్నప్పుడు.. "తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తదమ్మా.. ముంత కల్లు తప్ప, కొడితే గోల్కొండను కొట్టాలి, రాజై పాలించాలి" అని అన్నాడు అదేవిధంగా గోల్కొండను కొట్టి చక్రవర్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకు ఎక్కాడని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొనియాడారు. షాద్ నగర్ పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. 1650 ఆగస్టు18న ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఖిలాషాపూర్ లో జన్మించిన పాపన్న గౌడ్ అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడనీ, తల్లి సర్వమ్మ, తండ్రి ధర్మన్న గౌడ్ ఊరికి పెద్ద అయిన ధర్మన్న గౌడ్ ధర్మం వైపు నిలబడ్డందుకు స్థానిక దొరల చేతిలో హతమయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. పాపన్నకు చిన్నప్పటి నుంచే పోరాట స్ఫూర్తి ఎక్కువని ఆయన కల్లు మండవలో ఉన్నప్పుడు అప్పటి మొఘల్ సైనికులు అపహాస్యం, అవహేళన చేసేవారనీ ఓ సైనికుడు తన మిత్రుడిని ఒకసారి అకారణంగా కాలితో తన్నబోయినప్పుడు.. ఆవేశం ఆపుకోలేక పాపన్న గీత కత్తితో ఆ సైనికుడి మెడ కోశాడనీ అక్కడ మొదలైన తన గెరిల్లా యుద్ధం గోల్కొండ కోటకు చక్రవర్తి అయ్యే వరకు సాగిందని అసమాన ప్రతిభతో ఆ కాలంలో ధైర్యశాలిగా ధీరశాలిగా వెలుగొంది గౌడ్ అన్నల సమాజానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నక్కల మల్లేష్ గౌడ్, పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కొమ్మగంటి జగన్ గౌడ్ తైతాలు పాల్గొన్నారు..



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం,**



సామాన్య కుటుంబం లో జన్మించిన బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల వేడుకల సందర్భంగా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ,జిల్లాలోని రఘునాథ పల్లి మండలం ఖిలషా పూర్ లో అతి సామాన్య గౌడ కుటుంబంలో జన్మించి శిస్తు వసూళ్ళలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహాయోధుడని కీర్తించారు.



పాపన్న గౌడ్ ఆశయాలను భావి తరాలకు తెలిపే విధంగా చేయాలి, పోరాట యోధుని జీవిత చరిత్రను పాఠ్య అంశంగా విద్యార్థులకు భోదిస్తూ సమాజ హితం కోరిన పాపన్న గౌడ్ లక్షణాలను, ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషి చేయాలని,17వ శతాబ్ద కాలానికి చెందిన పాపన్న గౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి పెట్టి అని అన్నారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మెన రాజయ్య గౌడ్, నల్లగోని బాలకిషన్ గౌడ్, బొమ్మిన ఆంజనేయులు, వేముల వెంకట్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, ముసిని రాజు గౌడ్, కక్కెర్ల రాజ్ గౌడ్, కక్కర్ల విజయ్, బైరగోని కనకయ్య గౌడ్, బొమ్మెన సందీప్ గౌడ్, అందే పరిసరాములు, బైరు వెంకటేష్ గౌడ్, దివాకర్ గౌడ్, మోహన్ గౌడ్ ,బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణం తీర్చిన కాంగ్రెస్,

**కాంగ్రెస్ నాయకులు ఆరేళ్ల భాస్కర్.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరేళ్ల భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, మరియు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు విజయవంతంగా అమలవుతుందని, గృహజ్యోతి జీరో కరెంట్ బిల్, ప్రతి గడపకు ఆనందాన్ని నింపిందని, త్వరలోనే,అన్ని పథకాలను అమలు చేస్తుందని రాబోయే కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా రైతులు మాఫీ కాని వారు ఉంటే ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని వారు కోరారు, లేనిచో మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దృష్టికి అయినా తీసుకురావాలని అన్నారు.

# కంగ్టి లో ఘనంగా

## పివి ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు

**కంగ్టి, ఆగస్ట్ 18, మన సాక్షి గోంతుక :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఆదివారం టీవైజెఎఫ్ ఛాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు,కంగ్టి మండల తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజెఎఫ్),జర్నలిస్టుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని డివిజన్ అధ్యక్షులు ఇబ్రహీం, ఫయాజ్, ఆర్గనైజ్ సెక్రటరీ జలీల్ రుస్తుం, మండల అధ్యక్షులు షేక్ జలీల్, ఉపాధ్యక్షులు రెడ్డి వినోద్ తెలిపారు.ఇందులోమండల టీవైజెఎఫ్ సభ్యులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కలకత్తాలో డాక్టర్ పై అమానుషంగా దాడి చేసి చంపడం విడ్డూరమని అన్నారు.డాక్టర్లపై దాడి చేసిన నిందితులను సర్వసభ్య సమాజంలో మరొకరు చేయకుండా ఉరితీయాలని అన్నారు.వైద్యురాలి మృతి పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆమె ఆత్మను శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో టీవైజెఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన

# మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి....


**మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:**

లింగాలఘనపూర్ మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో గోసంగి శ్రీను మరణించగా మండల మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 5000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్,గ్రామశాఖ అధ్యక్షులు దండిగ ఐలయ్య,మాజీ సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి,నీలం మోహన్,గుర్రం బాలరాజు, బుషిగంపల ఆంజనేయులు,శ్రీనివాస్ రెడ్డి,గోసంగి కిష్టయ్య,బింగి జనార్ధన్,వర్రె ఐలయ్య, గువ్వల రాం నరసయ్య,రమేష్,గోసంగి సమేల్ ,భైరపాక యాదగిరి,స్వామి,భింగి జగన్,గంపల బుచ్చిరెడ్డి,కొమురయ్య,మేడ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# వివాహ శుభ కార్యాలకు హాజరైన
## మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:**



భ్రమరాంబ ఫంక్షన్ హాల్ నందు నెల్లుట్ల గ్రామనికి చెందిన బత్తిని బాలరాజు ద్వితీయ కుమారుడు శ్రీకాంత్ వివాహం కు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు మండల మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి.అలాగే భ్రమరాంబ ఏసీ ఫంక్షన్ హాల్ నందు జనగామకి చెందిన కొన్యాల మధుకర్ రెడ్డి వివాహంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ మరియు పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న
## జిల్లాగా నామకరణము చేయాలి

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని పెంబర్తి గ్రామములో శ్రీ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను పెంబర్తి గౌడ సంఘము అధ్యక్షులు బైరి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం లో జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,కావున వచ్చే జయంతి నాటికల్లా జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని ముఖ్యమంత్రి ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు,కుల సంఘాల నాయకులు మరియు దేవరబోయిన శ్రీనివాస్,గొలుసుల ఎల్లయ్య గొలుసుల,దుర్గాచలం,నీర్మాల రత్నం,రవి,సంకటి, రమేష్,యాదగిరి ఇతరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామ విక్టరీ
## షోటోకాన్ విద్యార్థులకు స్వర్ణ,రజత పథకాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



యాదాద్రిభువనగి జిల్లా లో టైగర్స్ కుంగ్ ఫూ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు.అండర్ 12 సంవత్సరాల కటాస్ విభాగంలో నిక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం సాధించగా,అండర్ 14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో అక్షిత్ మణివర్ధన్ సిల్వర్ మెడల్,అండర్ 14 సంవత్సరాల ఆరంజ్ బెల్ట్ విభాగంలో లోహిత్ సిల్వర్ మెడల్ గెలుపొందగా,మనస్విన్ బ్రాంజ్ మెడల్ గెలుపొందారు.పథకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు టైగర్ కుంఫు అకాడమీ చీఫ్ మాస్టర్ శివకోటి,వీరాచారి మాస్టర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనివాస్, విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున గౌడ్, మాస్టర్ కంటేష్, మాస్టర్ బాబురావు తదితరులు అభినందించారు.

# బహుజన వీరుడు,పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి
## పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(ఆగస్టు,18):**



సామాన్య కుటుంబం లో జన్మించిన బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో రాణించాలని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.ఆదివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలోని రఘునాథ పల్లి మండలం ఖిలషా పూర్ లో అతి సామాన్య గౌడ కుటుంబంలో జన్మించిన శిస్తు వసూళ్ళలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహాయోధుడని కీర్తించారు.పాపన్న గౌడ్ ఆశయాలను భావి తరాలకు తెలిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పోరాట యోధుని జీవిత చరిత్రను పాఠ్య అంశంగా విద్యార్థులకు భోదిస్తూ సమాజ హితం కోరిన పాపన్న గౌడ్ లక్షణాలను,ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషిచేయాలన్నారు.అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ...17వ శతాబ్ద కాలానికి చెందిన పాపన్న గౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి ఉన్నత ఆశయాలతో ఈ గడ్డ పై జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. పాపన్నగౌడ్ జీవన ప్రయాణంపూర్తిగా వైవిధ్య భరితమన్నారు.అంతకుముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్మరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథులు పాడిన పాటలు అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి రవీందర్, రాష్ట్ర,జిల్లా గౌడ సంఘ నాయకులతో పాటు ఇతర వర్గాల నాయకులు పాల్గొన్నారు.